ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్

ప్రజాశక్తి-కాట్రేనికొన

తీర ప్రాంత గ్రామమైన పల్లం తుఫాన్ సెంటర్ ఆవరణలో మంగళవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం నిర్వహించిన రెస్క్యూ ఆపరేషన్ మాక్ డ్రిల్ ఆకట్టుకుంది. ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను ఎలా రక్షించాలో మాక్ డ్రిల్ ద్వారా ఆ బందం చేసి చూపించింది. పల్లం తుఫాన్ భవనం నందు జరిగిన కార్యక్రమంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండర్ రాజేంద్ర కుమార్ పర్యవేక్షణలో మాక్ డ్రిల్ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నదృశ్యం

ప్రజా సంఘాల వాణి మూగబోయింది

వసంత్‌కుమార్ మరణం తీరని లోటు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పచ్చిమాల వసంత్‌కుమార్ మృతితో ప్రజాసంఘాల వాణి మూగబోయింది. ఆయన ఏప్రిల్ 20న హఠాత్మరణం పొందారు. వసంత్‌కుమార్ నిరాడంబరంగా జీవించేవారు. నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, దళితులు, కార్మికుల సమస్యలపై 35 ఏళ్లుగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారు. ఆయన మరణం సిపిఎంకు, కోనసీమ ప్రాంతానికి తీవ్ర లోటు. 1990 దశకంలో కోనసీమలో ఉధృతంగా జరుగుతున్న కూలి పోరాటాల్లో అయినవిల్లి ఉదయభాస్కర్‌తో పాటు వసంత్‌కుమార్ చురుకుగా పాల్గొన్నారు. ఖమ్మం ప్రాంతంలో కొంత కాలం ఉన్నారు. అక్కడే కమ్యూనిస్టు బావజాలానికి ఆకర్షితుడయ్యాడు. తిరిగి మరలా సొంత గ్రామం వన్నెచింతలపూడికి వసంతకుమార్ చేరారు. అప్పటికే కోనసీమ కూలీ పోరాటాలతో ఎర్ర బారింది. అయినవిల్లి ఉదయభాస్కర్ నాయకత్వంలో పల్లెలు ఉప్పెనలా కదులుతున్నాయి. అనేక మంది యువకులు, మహిళలు ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. ప్రజానాట్య మండలి దళాలు ఊరూరు తిరుగుతూ పాటలు, వీధి నాటికలతో కష్ట జీవులను చైతన్య పరుస్తూ వన్నె చింతలపూడి గ్రామం చేరాయి. అప్పటికే ఆ గ్రామం కూలీ సంఘానికి బలమైన కేంద్రంగా ఉంది. గ్రామంలోని వ్యవసాయ కూలీలు నివాసముండే పేటల్లో కళా ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఆ పోరాటాలకు ఆకర్షితుడైన వసంతకుమార్ నాటి నుంచి నేటి వరకూ సిపిఎం కార్యకర్తగా అనేక

పచ్చిమాల వసంత్‌కుమార్(ఫైల్ ఫొటో)

ప్రజాసంఘాల్లో పనిచేస్తూ పలు పోరాటాలకు నాయకత్వం వహించారు. ఆయన పాటకు పలువురు మంత్ర ముగ్ధులయ్యేవారు విప్లవగీతాలు ఆలపిస్తూ జనాలను ఉగ్రూతలు ఊగించేవాడు కుమార్. సహచర ఉద్యమకారులు ఆయన్ని విప్లవకుమార్‌గా పిలుచుకునేవారు.

వ్యవసాయ కూలీ సంఘం ద్వారా పరిచయమైన కుమార్ విద్యార్థి, కార్మిక, కౌలు రైతు, కెవిపిఎస్ సంఘాల్లో నాయకుడుగా పనిచేశాడు. ఉద్యమంలో ఉంటూనే 'లా' పూర్తి చేశారు. దడాల సుబ్బారావు సాహచర్యంతో ఆయన మరింత చైతన్యం పొందారు. వ్యక్తిగత జీవితంలో అనేక ఇబ్బందులు ఎదురైనా ఏనాడు మానసిక స్థయిర్యాన్ని కోల్పోలేదు. పార్టీ చెప్పింది తు.చ తప్పక పాటించేవారు. కుటుంబాని కంటే ప్రజాజీవితానికే ప్రాధాన్యత ఇచ్చేవారు. అందరితోనూ కలుపుగోలుగా ఉంటూ అందరి ఆదరాబిమానాలు పొందిన వ్యక్తి వసంతకుమార్. వసంతకుమార్ ప్రజాజీవితం గడపడానికి తండ్రి పచ్చిమాల బాబ్జి సహకారం ఎనలేనిది. కుమార్ పార్టీ శాఖ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసి జిల్లా కమిటీ సభ్యుని స్థాయికి ఎదిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి గణనీయమైన ఓట్లు సాధించాడు.

నేను 1994 కాలంలో ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు వసంత్‌కుమార్ ప్రజాఉద్యమాల్లో నాయకుడిగా ఉన్నాడు. మా ఇంటి పక్కనే ఉండడంతో వసంత్‌కుమార్‌తో ప్రతిరోజూ ఏదొక సందర్భంలో కలిసి వెళ్లేవాడిని. ఆయన పాడిన పాటలు, ఉపన్యాసాలు నన్ను చాలా ప్రభావితం చేశాయి. ఇదే ప్రజా ఉద్యమాల్లోకి వచ్చేలా చేసింది. వన్నెచింతలపూడి నుంచి అమలాపురానికి ప్రతిరోజు సాయంత్రం ఆయనతో కలిసి వెళ్లేవాడిని. చిన్నతనం కావడంతో అమలాపురంలో ఒక హోటల్‌లో ప్రతిరోజు ఒక టీ, లడ్డూ ఇప్పించేవారు ఆయన. దాని కోసం రోజూ నేను ఆయనతో వెళ్లేవాడిని. ఆయన ఎస్‌ఎఫ్‌ఐ బాధ్యుడిగా ఉన్న కాలంలో నన్ను కూడా ఎస్‌ఎఫ్‌ఐకి పరిచయం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసేవారు. ముఖ్యంగా వన్నె చింతలపూడి, తాండవపల్లి గ్రామాల్లో సంక్రాంతి ఆటలు పోటీలు నిర్వహిస్తూ ఆ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. తర్వాత కాలంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడిగా పనిచేశాను చదువు పూర్తయి పెళ్లయిన తర్వాత కొంతకాలం ప్రజాశక్తిలో పనిచేసి తిరుగు మళ్లీ పార్టీ ఓల్డ్ టైమర్ గా వచ్చిన సందర్భంలో తధానంతరం కాలం అమలాపురం పార్టీ కార్యదర్శి గానూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాను ప్రస్తుతం సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్‌గా నేను పనిచేయడానికి కారణం వసంతకుమారే. నాకు పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించినా, నాకంటే సీనియర్ అయిన వసంతకుమార్ ఏనాడూ నాపట్ల అసూయ పడలేదు నన్ను ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునేవాడు కాదు. వసంత్ కుమార్ ప్రజా ఉద్యమాల్లో ఉంటూ భార్య, కుమారుడిని కూడా భాగస్వాములు చేశాడు. కుమారుడు లెనిన్ ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శిగా చాలాకాలం పని చేశాడు. భార్య అమూల్య సిఐటియు అమలాపురం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వసంత కుమార్ మరణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం పార్టీకి తీరనిలోటుగా భావిస్తున్నాను వసంత్ కుమార్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను భవిష్యత్తులో ఆయన కుటుంబానికి పార్టీ యావత్తు అండగా ఉండాలి.ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం కోసం మనమంతా ప్రయత్నం చేయాలి. అప్పుడే ఆయనకి మనం అందించే ఘనమైన నివాళి అవుతుంది.

- కారెం వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కన్వీనర్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

నేడు సంస్మరణ సభ

పచ్చిమాల వసంత్‌కుమార్ సంస్మరణ సభ అమలాపురం మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు జరగనుంది. ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు హాజరుకానున్నారు.

కేంద్ర వ్యతిరేక విధానాలపై పోరాటం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అందరూ పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు పిలుపునిచ్చారు. ముమ్మిడివరం సిపిఎం కార్యాలయం వద్ద ప్రచార భేరి బహిరంగ సభ సకిలే సూర్యనారాయణ, వనచర్ల విజయకుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిలుగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు హాజరై ప్రచార భేరి సభలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలు ఏ విధంగా అమలు చేస్తున్నారు ఏ విధంగా ప్రజలపై పడుతున్న ప్రభావాన్ని వివరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్, పితాల రామచంద్రరావు, టి.నాగ వరలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో ఎవరు పొత్తు పెట్టుకున్నా ఆ పార్టీని ఓడించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అడపా సత్యనారాయణ, పాము బాలయ్య, ఎమ్.మంగాదేవి, జె.నాగేశ్వరరావు, ముడే సత్యనారాయణ, డి.వీర

పల్లంకుర్రులో ప్రచారభేరిలో సిపిఎం, సిపిఐ నాయకులు

ముమ్మిడివరం ప్రచార భేరిలో సిపిఎం, సిపిఐ నాయకులు

రాఘవులు, కె.లక్ష్మణ్, వెంకటేష్, డి.సత్యనారాయణ, సిపిఐ నాయకులు కడపా సత్యనారాయణ, పలివేలరాంబాబు, సత్యవతి, కె.రాం బాబు తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం పదోమైల్ రాయిసెంటర్, మురమళ్ళ సెంటర్, కేశనుకుర్రు పాలెం, ఎదురులంక, కాట్రేనికోన మండలం ప్రాంతంలో మీదుగా ప్రసార భేరి సాగింది. **కాట్రేనికోన** కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీ సభ్యులు జి.దుర్గాప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరి మంగళవారం మండల పరిధిలోని పల్లంకూరు, కందికుప్ప, కాట్రేనికోన గ్రామాల్లో సాగింది. సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పితాల రామచంద్రరావు, సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య, మంగాదేవి, నాగేశ్వరరావు, ముడే సత్యనారాయణ, వీర రాఘవులు, లక్ష్మణ్, వెంకటేష్, సత్యనారాయణ, సిపిఐ నాయకులు కడపా సత్యనారాయణ, పలివేలరాంబాబు, మోహన్ రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వేతన ఒప్పంద కోసం వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌డిఒ సమక్షంలో నూతన వేతన ఒప్పందం చేయాలని రైస్ మిల్లు జట్టు కార్మిక సంఘం మంగళవారం విన్నవించింది. మండపేట, ఆలమూరు, కపిలేశ్వరంపురం, కె.గంగవరం మండలాల పరిధిలోని రైస్ మిల్లులో పనిచేస్తున్న జట్టు కార్మికులకు సంబంధించిన నూతన వేతనం ఒప్పందాన్ని కుదర్చాలని కోరుతూ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద. ఐఎఫ్‌టియు అనుబంధ సంస్థ రైస్ మిల్లు జట్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సుమారు 80 మంది ఈ ధర్నాలో పాల్గొన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు వినతి పత్రాన్ని ఆర్‌డిఒకు అందజేశారు. రైస్ మిల్లు కార్మికులు నాయకులు గుని శెట్టి నాగేశ్వరరావు, సూరంపూడి గంగరాజు, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతి పత్రం ఇస్తున్న రైస్ మిల్లు జట్టు కార్మికులు

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు మెట్టలకాలనీకి చెందిన దంగుడు బియ్యం రాజు ఇటీవల మతి చెందారు. ఆయన కుటుంబానికి మంజూరు అయిన వైఎస్ఆర్ బీమా సాయాన్ని సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా సాయం అందజేస్తున్న సర్పంచ్

అర్హులకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. నల్లూరు గ్రామంలో రెండవ రోజు మంగళవారం గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఎంఎల్‌సి తోట పార్టీ నాయకులతో గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుపూడి ఉదయశ్రీ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

రక్షణ వలయం ఏర్పాటుచేసిన దృశ్యం

ఫ్యూజ్ వైర్లకు రక్షణ వలయం ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

మెర్నిపాడు బిసి కాలనీలో విద్యుత్ ఫ్యూజ్ వైర్లకు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు మంగళవారం స్పందించారు. విద్యుత్ ఉన్నతాధికారులు ఫ్యూజ్ వైర్లకు రక్షణ వలయం ఏర్పాటు చేశారు.

నిరుపయోగంగా ఉన్న వైద్య పరికరాల వేలం

ప్రజాశక్తి -ముమ్మిడివరం

సిహెచ్‌సిలో నిరుపయోగంగా ఉన్న వైద్య పరికరాలకు వేలం నిర్వహిస్తున్నట్లు ముమ్మిడివరం కమ్యూనిటీ ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యురాలు ఎన్.డయాన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో ఉన్న 30 పడకల ఆసుపత్రి నందు నిరుపయోగంగా ఉన్న పరికరాలకు మే 8 ఆసుపత్రి ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు.

కార్టూ'నిజం'



వింతేంవుంది? క్లోనింగ్ అవసరం లేకుండానే.. మన ఖాతాల్లో సొమ్ము మాయం కావడంలా..!!!

పాశర్లపూడిలో వర్తక సంఘాలకు సిసి కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐ

నిఘా కెమెరాలపై అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రధాన సెంటర్లలో మెగా కెమెరాలు ఏర్పాటు, వర్తక సంఘాలకు అవగాహన కల్పించడంతో కీలక ఫలితాలు సాధించవచ్చని పి.గన్నవరం నియోజకవర్గ సిఐ ప్రశాంత్ కుమార్ అన్నారు. నగరం ఎస్ఐ జానీ భాషా ఆధ్వర్యంలో పాశర్లపూడి సెంటర్లో మంగళవారం సిఐ ప్రశాంత్ వర్తకసంఘాలకు సిసి కెమెరాల ఏర్పాటు ఉపయోగాలపై అవగాహన కల్పించారు. నియోజకవర్గ ప్రధాన సెంటర్లలో మామిడికుదురు, పాశర్లపూడి, పిగన్నవరం ప్రధాన సెంటర్లు, అంబాజీపేట పుల్లేటికుర్రు, ముక్కామల సెంటర్లు, అయినవిల్లి, ముక్తేశ్వరం ప్రధాన సెంటర్లలో నిఘా కెమెరాలు ఏర్పాటు వల్ల దొంగతనాలు, ధర్నాలు, రాస్తారోకోలు సమయాలలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చర్యలు తీసుకునేందుకు నిఘా కెమెరాలు ఏర్పాటుపై వర్తక సంఘాలకు అవగాహన కల్పించారు. నిఘా కెమేరాల ఏర్పాటుపై ప్రజలలో చైతన్యం కలిగించి వాటిని శాంతి భద్రతలు అదుపులో పెట్టేందుకు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఎస్ఐ జానీ బాషా మాట్లాడుతూ ప్రజలు, వర్తక సంఘాలు రహదారి భద్రతా చర్యలలో భాగంగా సహకరించాలని కోరారు.అనంతరం వాహనదారులకు లైసెన్స్ తప్పని సరి అని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం పలు అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యా శాఖలో ఖాళీలు భర్తీ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్ర శిక్షణ అభియాన్ లో ఖాళీగా ఉన్న సి ఆర్ పి లు ఇతర పోస్టులు నోటిఫికేషన్ ద్వారా వెంటనే భర్తీ చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి విన్నవించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కమల కుమారికి మంగళవారం ఎంఎల్‌సి ఐవి మంగళవారం లేఖలో కోరారు.

చల్లపల్లి అభివృద్ధికి సహకరించాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

చల్లిపల్లి గ్రామాభివృద్ధికి ఒఎన్‌జిసి సహకరించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ ఇసుకపట్ల జయమణి గ్రామ ఆక్వారైతులు, పాడిరైతులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒఎన్‌ఎసి యజమాన్యం ఇకనైనా స్పందించి మాకు సి ఎస్ ఆర్ నిధులు మమ్మల్ని ఆదుకోవాలిసిందిగా చల్లిపల్లి గ్రామస్తులు కోరారు.

ఆశాలపై వేధింపులు ఆపాలని డిమాండ్

ప్రజాశక్తి-మండపేట

ఆశా వర్కర్లపై వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే.కష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2006 నుంచి ఆశ వర్కర్లు పేద ప్రజలకు, గర్భిణులకు అనేక సేవలు అందిస్తూ కోవిడ్ సమయంలోను ప్రాణాలకు తెగించి పనిచేశారన్నారు. వీరికి రకరకాల యాప్ లు తీసుకొచ్చి పనిచేయని సెల్ ఫోన్ లు ఇచ్చి పనిచేయమనడం దారుణమన్నారు. వీరిని కొన్ని విలేజ్ క్లినిక్, సచివాలయాల్లోనూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉండాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదన్నా నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో చాలీచాలని వేతనాలతో ఆశ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాసిరకమైన సెల్ ఫోన్లు నెట్వర్క్ తదితర కారణాలతో పని ఆలస్యం అవుతుందన్నారు. ఆన్లైన్ పనులపై ఆశలకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ధాన్యం నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని లొల్ల సత్తి రామకృష్ణారెడ్డి రైస్ మిల్లు లోని అధికారులు కొనుగోలు చేసిన ధాన్యం నాణ్యతను జిల్లా జెసి ధ్యాన్ చంద్ర మంగళవారం పరిశీలించారు, అధికారులు కొనుగోలు చేసిన ధాన్యం న్యాన్యత లేదు నూక అయిపోతుందంటూ రైతుల వద్ద నుంచి మిల్లర్లు కొంత సొమ్ము వసూలు చేయడంతో, రైస్ మిల్‌ను జెసి సందర్శించారు. ధాన్యం నాణ్యత ను పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు జారీ చేసి రైతుల ఇబ్బందులను తెలుసుకుని, తగు చర్యలకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి జిల్లా మేనేజర్ సుధా సాగర్, కొత్తపేట వ్యవసాయ ఎడి రామారావు, తహశీల్దార్ డివిఎస్.అనిల్ కుమార్ ఆయన వెంట ఉన్నారు. **కాట్రేనికోన** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులకు ఉపాధి హామీ చట్టం అనుసంధానం చేశామని అమలాపురం ఆర్‌డిఒ వసంత నాయుడు తెలిపారు. కాట్రేనికోన మండల పరిధిలోని చెయ్యేరు గ్రామంలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. వ్యవసాయ రైతులకు ఉపాధి హామీ చట్టంలో పనులు చేసుకొని విధంగా చర్యలు తీసుకోవాలని ఎఒ ప్రవీణ్‌కు సూచించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బందులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకు రావాలని ఆర్‌డిఒ వసంతరాయుడు తెలిపారు. ఆయన వెంట డిటీ జి.ఝాన్సీ, వ్యవసాయ అధికారి కె.ప్రవీణ్, గ్రామ రెవెన్యూ అధికారి కళ్యాణ్ సింగ్ తదితరులున్నారు.

లొల్లలో ధాన్యం నాణ్యతను పరిశీలిస్తున్న జెసి

పిండి వంటలు సమర్పించిన దృశ్యం

అమ్మ వారికి నూతన వస్త్రాలు, పిండి వంటల సమర్పణ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి గ్రామ దేవత కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర తీర్థ మహోత్సవం సందర్భంగా మంగళవారం బాల బాలాజీ ఆలయ సన్నిధి నుంచి నూతన వస్త్రాలు, 40 రకాల పిండి వంటలు సమర్పించారు కార్యక్రమంలో ఇఒ ఎంకెటి.నాగ వర ప్రసాద్, ఆలయ చైర్మన్ చిట్టూరి రామకష్ణ, సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ సతీష్

వీరేశ్వరస్వామికి రథం బహూకరణ

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మురమళ్ల వీరేశ్వరస్వామి దేవస్థానానికి ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి రూ 12లక్షలు విలువచేసే టేకు రథాన్ని మంగళవారం బహుకరించారు. ఈ సందర్భంగా రథానికి ఆలయ అర్చకులు యనమండ్ర సత్య సీతారామ శర్మ, టేటి శ్యామల కుమార్.ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా ఆలయ చైర్మన్ పెన్మత్స వాసు రాజు, ఇఒ మాచిరాజు లక్ష్మీనారాయణ అర్చకులు ఎంఎల్ఎకు స్వాగతం పలికారు కార్యక్రమంలోఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్ పి టి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, వై సి పి మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు అభినందనలు

ప్రజాశక్తి-రాజోలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర 1000 కి.మీ పూర్తయింది. ఈ సందర్భంగా టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం పెద్ద తుంబలంగ్రామంలో లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు. రాజకీయ విషయాలపై చర్చించారు.

మలేరియా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలుచోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అధికారులు మాట్లాడూత మలేరియా అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వివరాలు ఇవి.

అమలాపురం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నమోదు కాబడిన ఏడు డెంగ్యూ కేసులు పట్ల సత్వరమే స్పందిస్తూ నియంత్రణ కొరకు చికిత్సలు బలోపేతం చేయా లన్నారు. దోమల లార్వాలు ఉత్పత్తి అయ్యే మురికి కుంటలు, పరిసరా లను గుర్తించడంతోపాటు ప్రతి శుక్రవారం డ్రైడే పటిష్టంగా నిర్వ హించాలన్నారు. పురపాలక సంఘాలలో డ్రెయిన్లలో దోమల లార్వా లు ఉత్పత్తి కాకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్లను ఆదేశించా రు. మురికి కుంటలలో దోమల లార్వాలు ఉన్నట్లయితే గంభూజి యా చేప పిల్లలను విడిచిపెట్టి దోమల లార్వాలను నిర్మూలించా లన్నారు. గ్రామా లలో సురక్షితమైన త్రాగునీ టిని సరఫరా చేయడంతో పాటు పారి శుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టి దోమల ఉత్పత్తి కాకుండా పక్కాగా నిర్మూలన చర్యలు చేప ట్టాలన్నారు. వసతి గహాలలో విద్యార్థులు డెంగీ, మలేరియా లాంటి వ్యాధుల బారినపడకుండా దోమతెరలు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది వసతిగహాలు పాఠశాల లను రెగ్యులర్గా తమ పర్యటనలో భాగంగా సందర్శించి అనారోగ్యాలు బారిన పడిన పిల్లలకు మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలు కునేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్ర మంలో డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, డిఎంఅండ్ హెచ్ఒ ఎం.దుర్గారావు దొర, అదనపు డిఎంహెచ్ఒ సిహెచ్‌వి భరత లక్ష్మి, పురపాలక సంఘ కమిషనర్లు విఐపి నాయుడు, కె.శ్రీకాంత్ రెడ్డి, లోవరాజు సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు. **మండపేట** కేశవరం గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మంగళవారం ర్యాలీ చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ లత ఆధ్వర్యంలోని పిహెచ్‌సి సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలందరూ ర్యాలీగా వెళ్లి దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహనను కల్పించారు. **మండపేట** పట్టణ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ మేనేజర్ కనకరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు అనంతరం దోమల నివారణలో భాగంగా స్థానిక 7వ సచివాలయ పరిధిలోని 14,16,17 వార్డులలో ఫాగింగ్ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వానపల్లి నందు మలేరియా నిర్మూలన ర్యాలీ నిర్వహించారు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎస్‌బి. హర్ష కొత్తపేట డివిజనల్ అధికారి డాక్టర్ యం.సమలత పాల్గొని మాట్లాడుతూ మలేరియా వ్యాధి వ్యాప్తి దోమల నివారణ చర్యలు ప్రతి శుక్రవారం చేపట్టే డ్రైడే - ఫ్రైడే కార్యక్రమాల అమలు తీరు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమలో సుజాత, ఆరోగ్య విస్తరణ అధికారులు ఎం. రామలింగేశ్వర రావు, ఎన్‌వి.రామారావు, పర్యవేక్షణ సిబ్బంది రాధాకష్ణ, ఆరోగ్య కార్యదర్శులు హెల్త్ ప్రొవైడర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** పెదపల్ల పిహెచ్‌సి పరిధిలో మంగళవారం ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు డాక్టర్ పి.భవాని శంకర్, డాక్టర్

ఆలమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది'

ఆర్.సుదర్శన బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎవివి రాజా, హెల్త్ సూపర్వైజర్స్ రమణారావు, ఉమ తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలో కేశనకుర్రు, టి.కొత్తపల్లి, జి.వేమవరం పిహెచ్‌సి ఆధ్వర్య%ంలో ర్యాలీ డాక్టర్ ఇందిరశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే దోమలు వద్ది చెందవన్నారు. రామానుజరావు మాట్లాడుతూ ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.**రామచంద్రపురం** వెల్ల గ్రామంలో పిహెచ్‌సి మెడికల్ అధికారుల ఆధ్వర్యంలో దోమకాటు వద్దు దోమతెర ముద్దు, నీటి నిల్వలు దోమలు ఆవాసాలు అనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ పి.మమత, సూపర్వైజర్లు వి.ఈశ్వరమ్మ జి .కమల్ శేషు, డి.రాజేశ్వరి ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **కాట్రేనికోన** పల్లం గ్రామంలో మలేరియా నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాట్రేనికొన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎమ్.శ్రీహరి, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి ఎ.జైపాల్ తదితరులు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ నుంచి జారిపడి జట్టు కూలీ దుర్మరణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ఇంజన్ సీటులో కూర్చున్న జట్టుకూలీ ప్రమాదవశాత్తూ జారిపడి దుర్మరణం చెందిన సంఘటన ఇది. సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం కెనాల్ రోడ్డులో ట్రాక్టర్‌పై అడ్డతీగల నుండి రామచంద్రంపురం వెళుతుండగా, ఇంజన్ సీటులో కూర్చున్న జట్టు కూలీ పట్టిం నాగరాజు (30) ఇంజన్ టైర్ల కింద పడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యంగా నడపడంవల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు చెప్పారు. మంగళవారం ఉదయం జట్టు కూలీలు నాగరాజు, అప్పన్న, కృష్ణలు డ్రైవర్ కలగా త్రిమూర్తులు ట్రాక్టర్‌పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతుడు అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందినవాడు. కిర్రాపు శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సామర్లకోట ఎస్ఐ తోట సునీత దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి -యానాం

యానాం పట్టణపరిధిలో ఓ యువకుడు సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్ఐ శేరు నూకరాజు మంగళవారం తెలిపారు. పట్టణపరిధిలోని గొల్లల వీధికి చెందిన మరుకుర్తి రామకృష్ణ (21) తన స్వగృహంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు .స్థానికులు హుటాహుటిన జిజిహెచ్‌కు తరలించగా అప్పటికే మతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబానికి అప్పగించినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని, పల్లంకుర్రు మెయిన్ రోడ్డులో ట్రాక్టర్ దొంగతనం కేసులో ముగ్గురు యువకులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు కాట్రేనికోన ఎస్ఐ టి శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల16న రాత్రి పని ముగిసిన అనంతరం పల్లంకుర్రులో వెంకటేశ్వర స్వామి గుడి పక్కన గల ఖాళీ స్థలంలో తన ట్రాక్టర్, ట్రక్ ను పార్క్ చేసినట్లు ఫిర్యాదుదారుడు వాసంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. అప్పటికే ట్రాక్టర్ దొంగతనానికి పల్లంకుర్రు గ్రామానికి చెందిన పులుగు దశరథ మహారాజు, నాగళ్ళ శ్రీనివాస్ పథకం వేశారు. అప్పటికే ట్రాక్టర్ అమ్ముతామని పార్వతీపురం మన్యం జిల్లాకి చెందిన వరికోత మిషన్ యజమాని బొడేపు వినోద్ కుమార్ వద్ద రూ.2 లక్షల 69 వేలు మోసపూరితంగా పులుగు దశరథ మహారాజు,నాగళ్ళ శ్రీనివాస్ కాజేశారు. వినోద్ కుమార్ ఒత్తిడి చేయడంతో, ఫిర్యాదుదారుడు శ్రీనివాస రావుకి చెందిన ట్రాక్టర్, టక్ ను అర్ధరాత్రి పులుగు దశరథ మహారాజు,నాగళ్ళ శ్రీనివాస్ చోరీ చేశారన్నారు. దొంగతనం చేసిన ట్రాక్టర్‌ను వినోద్ కుమార్‌కు అప్పగించామన్నారు. వాసంశెట్టి శ్రీనివాస రావు ఫిర్యాదు మేరకు, కాట్రేనికోన ఎస్ కేసు నమోదు చేశారు. పల్లంకుర్రు నుంచి పార్వతిపురం వరకు సిసి టీవీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. తక్కువ సమయంలో సిసి టీవీ కెమెరాల ద్వారా కేసు ఛేదించిన కాట్రేనికోన ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది కనకరాజు, మణికంఠలకు పలువురు అభినందనలు తెలిపారు.

చికిత్సపొందుతున్న బాధితులు

పిచ్చికుక్క దాడిలో 11 మందికి గాయాలు

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట మండలం గంటి గ్రామం లో మంగళవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ఈ సంఘటనలో 11మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులను స్థానిక ఏరియా ఆసుపత్రిలో జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి, గొల్లపల్లి డేవిడ్ రాజ్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ రామన్, నాయకులు ఉన్నారు.ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి వైద్యులతో తో మాట్లాడి ఆస్పత్రిలోఉన్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు

50 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం నేలకోట రహదారి పురుషోత్తపట్నం గ్రామ శివారులో సారా తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఐ కె.శుభశేఖర్ పట్టుకుని, అతని వద్ద 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన బొమ్మిన వీరబాబు నాటు సారా తయారు చేసి, సింగవరం గ్రామానికి చెందిన మార్గాని సూరిబాబుకు చేరవేస్తుండగా పట్టుకున్నారు. 50 లీటర్ల నాటు సారా, బైకును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామని పోలీసులు తెలిపారు.

నత్త నడకన 'నాడు-నేడు' పనులు...

హెచ్‌ఎంపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో రూ.2.30 కోట్లతో ప్రారంభించిన "నాడు నేడు" పనులు గత సంవత్సర కాలంగా నిలిచి పోవడంపై పాఠశాల హెచ్‌ఎంను అధికారులు, ప్రజాప్రతినిధుల బృందం నిలదీసింది. పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయమై మంగళవారం ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో ఎంపిడిఒ డి శ్రీ లలిత, ఎంఇఒ వై శివరామకష్ణయ్య, పిఆర్ జెఇ మణిమాల బందం పాఠశాలను సందర్శించి నిలిచిపోయిన పనులను పరిశీలించారు. కాగా పాఠశాలలో మరొక విభాగం పూర్తిగా శిథిలమై స్లాబు పెచ్చులు ఊడి పడుతున్నందున దానిలోనికి విద్యార్థులు గాని, ఉపాధ్యాయులు కానీ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఎంకు ఎంపిపి సూచించారు. వాటి నిర్మాణానికి నిధుల మంజూరుకు సంబంధించి లెటర్ తయారు చేసి ఇస్తే, దానికి కృషి చేయనున్నట్టు ఎంపిపి చెప్పారు. ఈ సందర్భంగా పనుల నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పాఠశాల హెచ్‌ఎంకు ఎంపిపి, ఎంపిడిఒ పలు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సామర్లకోట మండల పరిధిలో అతిపెద్ద ఉన్నత పాఠశాల అయిన కొండపల్లి గంగన్న మెమోరియల్ జడ్‌పి ఉన్నత పాఠశాలలో 900 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నట్టు చెప్పారు. ఈ పాఠశాలలో 20 తరగతి

నిలిచిపోయిన పనులను పరిశీలిస్తున్న ఎంపిపి, అధికారుల బృందం

గదుల నిర్మాణానికి రూ. 2.30 కోట్లు నాడు నేడు నిధులు మంజూరయ్యారన్నారు. దానిలో భాగంగా మొదటి విడతగా రూ.56 లక్షలు, రెండో విడతగా రూ.15 లక్షలు నిధులు విడుదల కాగా మూడు తరగతి గదుల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు. వాటికి టైల్స్ ఏర్పాటు చేస్తే ఆ మూడు గదులు వినియోగంలోకి రానున్నట్లు ఆయన చెప్పారు. మినహా 17 తరగతి గదులకు సంబంధించి నిర్మాణ పనులు ఏ విధంగానూ ముందుకు సాగక పోవడంపై ఆయన అసంతప్తి వ్యక్తం చేశారు. కాగా ఈ సందర్భంగా సంబంధిత కాంట్రాక్టర్‌ను ఫోన్లో ఆయన హెచ్చరించారు. రానున్న రెండు రోజుల్లో పనులను ప్రారంభించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు ఎంపిపి చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తరగతిలో నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని విజయ్ మణిమాలకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధ కళాకారులకు రూ.5 వేల పింఛను ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వృద్ధ కళాకారులందరికీ నెలకు రూ 5 వేలు పింఛను ఇవ్వాలని ప్రజానాట్య మండలి మండల కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మంగళవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సీనియర్ ప్రజానాట్యమండలి కళాకారుడు దారపురెడ్డి కృష్ణ అధ్యక్షతన మంగళవారం ప్రజానాట్య మండలి మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రొంగల వీర్రాజు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కళలు,కళారూపాల ప్రదర్శనలకు ప్రోత్సాహం లేకపోవడంతో కళా ప్రదర్శనలను నమ్ముకుని జీవనం గడిపిన కళాకారులందరూ కళారూపాలకు ఆదరణ లేక అవస్థలు పడుతున్నారన్నారు. వృద్ధాప్యంలో ఆదుకునే వారు లేక దీనస్థితిలో జీవనం గడుపుతున్నార న్నారు. గత మూడేళ్లుగా ప్రతి ఏడాది పింఛనుదారులకు పింఛను సొమ్ము పెంచినప్పటికీ కళాకారులకు మాత్రం పింఛను పెంచలేదన్నారు. కళాకారుల దుస్థితిని

సమావేశంలో మాట్లాడుతున్న వీర్రాజు

పరిగణలోకి తీసుకుని 60 సంవత్సరాల నిండిన వృద్ధ కళాకారులు అందరికీ నెలకు రూ.5 వేలు పింఛను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రజానాట్య మండలి కళాకారులు దారపు రెడ్డి సత్యనారాయణ, గరగపాటి పెంటయ్య,నెక్కల నరసింహమూర్తి, అమత, నమ్రత, పూజిత, వివేక్, గౌస్, మహాపాతిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్లు అందజేస్తున్న లయన్స్

క్రమం తప్పకుండా మందులు వాడాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

టిబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం త్వరితగతిని వ్యాధి నుండి బయటపడవచ్చని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడివి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వైద్యాధికారి శైలజ సమక్షంలో టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ప్రభాకర చౌదరి, కోట శ్రీనివాస చక్రవర్తి, ఆసుపత్రి సిబ్బంది కె భాస్కరరావు ఎస్‌వి రమణ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్ కుడుపూడి

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎండియూడబ్ల్యూఎ) అధ్యక్షులు పెయ్యల రమేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ ఎస్.పోతురాజు, ఎంపిడిఒ ఎం. అనుపమ పాఠశాల చిన్నారులకు, ఉపాధి కూలీలకు మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్, తాళ్లరేవు మాజీ సర్పంచ్ రెడ్డి రెడ్డి బాబు, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు, ఎండియూడబ్ల్యూఎ సంఘ కార్యదర్శి తాడి షణ్ముఖ రాజు, ఉపాధ్యక్షుడు మోకా ప్రసాద్, కర్నీడి వెంకటరమణ, నేరేడుమిల్లి స్వామి, కుడుపూడి మల్లేష్, సోను పాల్గొన్నారు.

యానాం వార్తలు

రోజుకు 100కు పైగా కరోనా పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకు వందకు పైకి కరోనా పరీక్ష నిర్వహిస్తున్నామని ఆరోగ్యశాఖ డిడి టి.రవిశంకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వందకు పైగా కరోనా పరీక్షలు నిర్వహించగా ఒక్కరికి కూడా కరోనా నిర్ధారణ కాలేదని తెలిపారు. ప్రస్తుతానికి 12 పాజిటివ్ కేసులు ఉన్నాయని అన్నారు. ఎవరికైనా కరోనా లక్షణాలు ఉన్నట్లయితే ఆసుపత్రిలో కరోనా పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

పలు ఆలయాల్లో ఎంఎల్ఎ పూజలు

యానాం నియోజకవర్గంలో కొలువై ఉన్న పలు గ్రామాల ఆలయ అమ్మవార్లను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మంగళవారం దర్శించుకున్నారు.ఈ మేరకు స్థానిక ఫైర్ స్టేషన్ పక్కనున్న శ్రీ పోలేరమ్మ మహాలక్ష్మమ్మ ఆలయాన్ని ఎంఎల్ఎ అశోక్ తో పాటు ఆర్ఏవో మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్,డిటి సత్యనారాయణ తదితరులు దర్శించుకున్నారు. అనంతరం కనకాలపేట శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

సరిహద్దు గోడను పరిశీలిస్తున్న ఆర్ఏవ మునిస్వామి

ఫిర్యాదులపై పరిశీలన

నియోజవర్గ పరిధిలోని పలు సమస్యలపై ఫిర్యాదుల రావడంతో మంగళ వారం ఆర్ఎఒ మునిస్వామి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ మేరకు యానాం పోలీస్ స్టేషన్‌ను ఆనుకుని ఉన్న రైస్ మిల్ మధ్య సరిహద్దు గోడను సర్వే డిపార్మెంట్ సిబ్బంది కిషోర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం గొలగాబత్తుల వారి వీధిలో ఒక ఇల్లు శిథిల స్థితిలో ఉండడంతో దానిని కూడా ఆయన పరిశీలించారు.

నేడు లయన్స్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ది ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన లైన్స్ క్లబ్ యానాం పిల్లరాయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని చార్టర్ ప్రెసిడెంట్ పులవర్తి వెంకటరమణమూర్తి తెలిపారు. స్థానిక జివిఎస్ పార్వతీశ్వరమ్మ మినీ గార్డెన్స్‌లో జరిగే ఈ సమావేశానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ మార్టూరి మంగతాయారు, ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఒ మునుస్వామి, ఎస్‌పి రఘునాయిగం, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డివిఎస్ రాజు హాజరవుతారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మహేష్‌కుమార్

వాణిజ్య ప్రాంతాల్లో సాయంత్రం వేళ పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వాణిజ్య ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచే క్రమంలో ఈవినింగ్ శానిటేషన్‌పై దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. ఇందుకోసం కాకినాడ 8వ సర్కిల్లోని మెయిన్ రోడ్ ప్రాంతాన్ని ఎంపిక చేసి ట్రైల్ రన్ చేపట్టాలని ఆదేశించారు. మంగళవారం ఆయన అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఇందులో భాగంగా మెయిన్ రోడ్ లోని మసీదు నుంచి జగన్నాధపురం వంతెన వరకు, ఆ ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న అనుబంధ రహదారుల్లోనూ సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ఎంపిక చేసిన ఈ ప్రాంతంలో రెండు వారాల పాటు ట్రైల్ రన్ కొనసాగించాలని, ఆ తరువాత మిగిలిన వాణిజ్య ప్రాంతాల్లో కూడా ఈ ప్రక్రియ కొనసాగించేలా చర్యలు తీసుకోవచ్చునని సూచించారు. ఒక ట్రాక్టర్, ఇద్దరు పారిశుధ్య కార్మికులను ఏర్పాటుచేసి వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించాలని

మెయిన్ రోడ్డులో ట్రయల్ రన్

కమిషనర్ సూచించారు. ఈ విషయంలో ఆయా సచివాలయ కార్యదర్శులు క్రియాశీలకంగా వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. అనంతరం నగరంలోని డి-సిల్టేషన్ పనులపై కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల అధికారులతో సమీక్షించారు. పూడికతీత పనులను ఇంజనీరింగ్ విభాగంతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు కూడా పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి. సత్య కుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్, డిప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

దోమకాటుతో మలేరియా

ప్రజాశక్తి - కాకినాడరూరల్

మలేరియా జ్వరం ఆడఅనాఫిలిస్ దోమ కుట్టడం వలన వస్తుందని డాక్టర్ సువర్ణరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ దోమ కుట్టిన పది రోజుల తర్వాత మలేరియా లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటే సులభంగా దాడి చేస్తుందని అన్నారు. ఇది రక్తనాళాల్లో వద్ధి చెందుతుందని అన్నారు. జ్వరం, తలనొప్పి, చలి వంటి లక్షణాలు ఉంటాయి అని అన్నారు. జ్వరం తగ్గకపోతే మలేరియా నివారణకు పరీక్షలు జరిపి సత్వర చికిత్స పొందాలన్నారు. దోమలు నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ సువర్ణ రాజు తెలిపారు . కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ ఉపకేంద్రం శంకుస్థాపనలో ఎంఎల్‌సి తోట

నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం ద్వారపూడి శివారు వేములపల్లి జగనన్న కాలనీలో జగనన్న హౌసింగ్ స్కీంలో భాగంగా రూ.280.15 లక్షల అంచనా విలు వతో నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఇటీవల రాయవరం మండలంలోని సోమేశ్వరంలో సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసామన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, జెడ్‌పిటిసి సభ్యురాలు కురుపూడి భవాని, ఎంపిపి ఉండమట్ల వాసు, సర్పంచులు ఈతకోట కిన్నెర, గారపాటి సౌజన్య అశోక్, తులా శేషారావు, సొసైటీ చైర్ పర్సన్ దంతులూరి శ్రీరామ వర్మల, విద్యుత్ శాఖ ఉమ్మడి జిల్లాల ఎస్ఇ టివిఎస్ ఎన్.మూర్తి, విద్యుత్ శాఖ అధికారులు దాట్ల శ్రీధర్ వర్మ, జి. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యుత్ కోతలు ఉండవు

జిల్లాలో విద్యుత్ కోతలు ఉండవని విద్యుత్ శాఖ ఉమ్మడి జిల్లాల ఎస్ఇ.టివిఎస్ఎన్ మూర్తి అన్నారు. మంగళవారం సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమానికి ద్వారపూడి వచ్చిన ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 18.05 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం ఉండగా మే నెలనాటికి 21.05 మిలియన్ యూనిట్లకు పెరుగుతుందన్నారు. 980 మెగా వాట్స్ ఉండగా 1100 మెగా వాట్స్ కు పెరిగే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 220 సబ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 36 సబ్ స్టేషన్లకు గాను 24 జగనన్న కాలనీలలోను 12 డిపార్మెంట్ ఆధ్వర్యంలో ఒక్కక్కదానికి రూ.3 కోటతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు, లోవోల్టేజ్ తదితర సమస్యలు అధిగమించడంలో భాగంగా ఇప్పటికే 1000 ట్రాన్స్‌ఫార్మర్లను అదనంగా ఉంచుకున్నామన్నారు. వీటిలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 8 ఉన్నాయన్నారు.సబ్ స్టేషన్ మరమ్మతులు, ట్రీ కటింగ్ పనులు నిరంతరం జరుగుతాయన్నారు. ఆయన వెంట రామచంద్రపురం డిఇ దాట్ల శ్రీధర్ వర్మ, ఎడి జి.తిరుమలరావు, విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

గ్రామ స్థాయిలో ఓటర్ల వెరిఫికేషన్

ప్రజాశక్తి-రావులపాలెం

టిడిపి శ్రేణులు గ్రామాల్లో ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు కోరారు. మంగళవారం స్థానిక రావులపాలెంలోని కాపు కల్యాణ మండపంలో ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట మండలాలకు సంబంధించి క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులుకు ఓటర్ వెరిఫికేషన్ తదితర విషయాల మీద ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రావులపాలెం మండల టిడిపి అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ ద్వారా గ్రామాల్లో చనిపోయిన ఓటర్లను తీసివేయటం, కొత్త ఓటర్ల నమోదు, కుటుంబాల వారిగా విడిపోయిన ఓటర్లను హౌస్ మ్యాపింగ్ చేయడం సాధ్యపడుతుందన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కంఠం శెట్టి శ్రీనివాసరావు, ముదునూరి వెంకటరాజు,మెర్ల గోపాలం, పోల్ కోఆర్డినేటర్ ముత్యాల బాబ్జి, క్లస్టర్ ఇన్చార్జిలు చిలువూరి సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై హెచ్‌ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

మండల వనరుల కేంద్రం లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు మంగళవారం సోషల్ ఆడిట్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి కె.తాతారావు అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఐడి కోఆర్డినేటర్ ఎంవివి.సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీలోపు పాఠశాలల్లో పిఎంసి సమావేశాలు నిర్వహించి పాఠశాలలకు అవసరమైన అవసరమైన విషయాలను, సోషల్ ఆడిట్ యాప్ నందు తల్లిదండ్రుల సమక్షంలో ప్రశ్నావళి పూర్తి చేయాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఎ. లక్ష్మీనారాయణ, రాజు, ప్రధానోపాధ్యాయులు, మండల సిబ్బంది పాల్గొన్నారు. **కొత్తపేట** మండల విద్యాశాఖ కార్యాలయం నందు సోషల్ ఆడిట్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి ఎం. హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వాడపాలెం గ్రామంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ వైసిపి ఏప్రిల్ 7న రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సచివాలయాలలో జగనన్నే మాభవిష్యత్తు పేరుతో మెగా పీపుల్ సర్వేను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 7 లక్షల మంది పార్టీ సైనికులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని సందర్శించి, కొత్తపేట నియోజకవర్గంలో సుమారు 3500 మంది పార్టీ సైనికులు గహ సారథులుగా, 260 మంది గ్రామ సచివాలయ కన్వీనర్లుగా ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రజాభిప్రాయ సేకరణ చేసిందన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతీ కుటుంబం జగనన్నే మా భవిష్యత్తు అని ముక్త కంఠంతో చెప్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మార్గాన గంగాధరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదే తదితరులు పాల్గొన్నారు.

ఎఎంసి డైరెక్టర్ నాగేశ్వరమ్మకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వీర నాగేశ్వరమ్మ, దాసు దంపతులను సత్కరిస్తున్న గ్రామస్తులు

ముమ్మిడి వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా తాళ్ళరేవు మండలం నుంచి నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సంగాని వీర నాగేశ్వరమ్మ, సంగాని దాసు దంపతులను మంగళవారం కోరంగి పంచాయతీ సీతారామపురం మరిడమ్మ ఆలయం వద్ద స్థానికులు దుశ్శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీతారాంపురం, ప్రతాప్ నగర్, కోరంగి గ్రామాలకుకు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-అయినవిల్లి

వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా అయినవిల్లి గ్రామానికి చెందిన కాకిలేటి శ్రీనివాస్ నియమితులయ్యారు ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అందించిన పి. గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబుకి కతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎంఎలఎ చిట్టిబాబును శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో శానపల్లిలంక సొసైటీ చైర్మన్ మట్టపర్తి రామారావు, శానపల్లిలంక గ్రామ శాఖ అధ్యక్షులు పీతాని వెంకటేశ్వరావు, దొమ్మేటి దుర్గారావు పార్టి నాయకులు పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వేసవిలో అపరాలు వేసుకున్న రైతులు వాటి వివరాలతో రైతు భరోసా కేంద్రాల వద్ద పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.నాగేశ్వరావు అన్నారు. కపిలేశ్వరపురం మండలంలోని అంగర రైతు భరోసా కేంద్రం వద్ద మండల గ్రామ వ్యవసాయ సహాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ఈ శాఖకు సంబంధించి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించిందన్నారు. ఆ ధరకు విక్రయించుకున్న రైతులు వివరాలను ధాన్యం కొనుగోలు లాగిన్ లో ఆ సర్వే నంబర్లను బ్లాక్ చేయాలన్నారు . అధిక ధర వస్తే రైతు బహిరంగంగా బయట మార్కెట్‌కు కూడా అమ్ముకోవచ్చు అన్నారు. అలా అమ్మిన సర్వే నంబర్లను ధాన్యం కొనుగోలు లాగి లో బ్లాక్ చేయాలన్నారు. అలా బ్లాక్ చేయడం ద్వారా ఆ సర్వే నంబర్లు దుర్వినియోగం కాకుండా ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం లో పచ్చిరొట్టపైర్ల విత్తనాలు, జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలు వేసుకోవాలని తెలిపా రు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కెవిఎన్,రమేష్ కుమార్, మండల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంల పలుచోట్ల మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపినాయకులు పాల్గొని వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. వివరాలు ఇవి..

పెద్దాపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదన్నారు. పన్నులు పెంచడం,ధరలు పెంచడం తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించ బడలేదన్నారు. అన్ని ప్రాంతాలలో రహదారుల అధ్వాన్నంగా ఉన్నాయన్నారు .రాష్ట్ర అభివృద్ధి కోసం రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), ఎలిశెట్టి నాని,నూనె రామారావు,సింగన అరవింద కుమార్, బళ్ల రాంబాబు,తలాటం రాంబాబు,శివ బాబు,శ్రీను తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం నడవపల్లి పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం, తూర్పు పేట, నడవపల్లి మెయిన్ ,కొళాయి చెరువు ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసిపిని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నాడ రాజారావు ఆధ్వర్యంలో కుళాయి చెరువు ప్రాంతానికి చెందిన 30 మంది పార్టీలో చేరారు. వీరికి బుచ్చిబాబు పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. **రామచంద్రపురం** పట్టణం లోని 22వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పట్టణ టిడిపి అధ్యక్షులు కడియాల రాఘవన్ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో గరికపాటి సూర్యనారాయణమూర్తి, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మేడిశెట్టి సూర్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి భూమిపూజ

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరులో అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి రూ. 16 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. దీంతో సర్పంచ్ గుణ్ణం రాంబాబు నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ చేశారు.

బాధిత కుటుంబానికి సాయం

ఆలమూరుకు చెందిన గండేటి దుర్గ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. షయం తెలుసుకున్న మండలంలోని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు మంగళవారం స్పందించి బాధిత కుటుంబానికి కొంత మొత్తంలో నగదును దీంతో పాటుగా 25 కేజీల బియ్యాన్ని వారి అందించారు.

ప్రాథమిక దశలో వ్యాధులు గుర్తించాలి

ప్రజాశక్తి -మండపేట

ప్రాథమిక దశలో వ్యాధులు గుర్తించడమే మేలని వైద్యులు సుమంత్, గీతా శ్రవణ్ లు అన్నారు. మంగళవారం స్థానిక కళ్యాణ మండపంలో పిఎంపి అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన అవగాహనా సదస్సులో వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే నేటి వైద్య విధానంలో రోగికి వైద్యాధించడం సులువన్నారు. నేటి జీవనశైలిలో ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మానసిక ఒత్తిడిలేని జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పిఎంపి అసోసియేషన్ నాయకులు కోన సత్యనారాయణ, బివి.రమణ, వికె.రాజు, ఎ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుని మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.కొత్తపల్లి పంచాయతీ రాజుపాలెం కు చెందిన శతాధిక వృద్ధుడు పొత్తూరి సత్యనారాయణ రాజు (104) వయోభారంతో మంగళవారం మృతి చెందారు. సత్యనారాయణ రాజుకు భార్య వెంకాయమ్మ, కుమారులు వెంకటపతి రాజు, సత్యనారాయణ రాజం రాజు, కుమార్తె అమ్మాజీ, మనుమలు, మునిమనుమలు ఉన్నారు. శతాధిక వృద్ధుడు సత్యనారాయణ రాజు మృతికి సర్పంచ్ కుంచే చిట్టికుమారి, ఎంపిటిసి సభ్యులు నడింపల్లి విజయలక్ష్మి, అంగాని అనంతలక్ష్మి,సొసైటీ అధ్యక్షులు నడింపల్లి వాసురాజు తదితరులు సంతాపం తెలిపారు.